RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 63 గురువారం 16 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## పండగ ఆఫర్లతో సైబర్ వల



2 లో

ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!

పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక

నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు

గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ

ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడురూ.1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం

గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి

# ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం

- కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలని సూచన
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలన్న మంత్రి ఉత్తమ్
- ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం



సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా - మిగతా 2 లో





## కేసీఆర్ ఫొటో లేకుండానే 33 జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం

- నాపై కుట్ర చేసి బీఆర్ఎస్ నుంచి బయటకు గెంటేశారు
- అందుకే కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం లేదు: కవిత
- 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత
- పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోలు
- సామాజిక తెలంగాణ అన్నందుకు తన మీద కుట్రలు చేశారన్న కవిత

సామాజిక తెలంగాణ కోసం నిలబడినందుకే తనపై కుట్రలు చేసి బీఆర్ఎస్ నుంచి తనను బయటకు పంపించారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావాలని పిలుపునివ్వడం తప్పా అని ఆమె ప్రశ్నించారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, సామాజిక తెలంగాణను - మిగతా 2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి



2 లో

జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి ఖరారు

గతంలో ఓటమి పాలైనా ఆయనకే మరోసారి అవకాశం

బీఆర్ఎస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత

కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన నవీన్ యాదవ్

ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోటీతో వేడెక్కిన రాజకీయం

## మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్

- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయుధాన్ని సమర్పించిన వేణుగోపాల్
- మీడియా ముందు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత,మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను ప్రవేశపెట్టిన మహారాష్ట్ర పోలీసులు
- మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట లొంగిపోయారు



లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను మహారాష్ట్ర పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఒక్కొక్కరిగా వచ్చి తమ ఆయుధాలను ముఖ్యమంత్రికి సమర్పించారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన వారికి సీఎం భారత రాజ్యాంగం ప్రతులు అందజేశారు. వారి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ ప్రధాన స్రవంతిలోకి ఫడణవీస్ ఆహ్వానించారు. 40 ఏళ్లుగా మావోయిస్టులతో ప్రభావితమైన గడ్చిరోలీలో నక్సలిజాన్ని అంతం చేసే ప్రక్రియ మొదలైందని ఫడణవీస్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వేణుగోపాల్ అలియాస్ భూపతి లొంగుబాటు ఇందులో కీలకమన్న సీఎం, 40 ఏళ్ల క్రితం గడ్చిరోలీలో అహేరీ సిరోంచాను ప్రారంభించిన వారిలో ఆయన - మిగతా 2 లో

## 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర

- అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
- భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడి
- సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్





భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడించింది. 2040 నాటికి సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ తెలిపారు. అందుకు అనుగుణంగానే 2040 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఝూరండ్ రాజధాని రాంచీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 35 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ**

అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. 2026లో వ్యోమమిత్ర అనే రోబోను - మిగతా 2 లో

## నకిలీ మద్యం నివారణకు మరిన్ని కఠిన చర్యలు

2 లో

క్యూఆర్ కోడ్ స్కాన్ చేశాకే అమ్మకాలు


రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు మరిన్ని చర్యలు చేపట్టిన ప్రభుత్వం

ఇకపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేశాకే మద్యం అమ్మేలా నిబంధన

మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు

# నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన

- శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ
- ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు



ప్రధాని పర్యటనపై మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని సీఎం తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని చెప్పారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. - మిగతా 2 లో

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక



- అందరం గర్వపడాల్సిన సమయం
- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- విశాఖలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్
- భారత చరిత్రలోనే ఇది అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ అన్న మంత్రి లోకేశ్
- ప్రాజెక్టు ద్వారా 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
- గూగుల్ రాకుండా వైసీపీ నేతలు మెయిల్స్ పెట్టారని ఆరోపణ
- రాబోయే రోజుల్లో ప్రతివారం ఒక కొత్త ప్రాజెక్టు ప్రకటన ఉంటుందని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇది భారత చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు. - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 16 - 10 - 2025

# సంపాదకీయం


## శాశ్వత శాంతికి నిరీక్షణ



గత రెండేళ్లుగా అపారమైన ప్రాణనష్టాన్నీ, కనీవినీ ఎరుగని విధ్వంసాన్నీ చవిచూసిన గాజా ఇప్పుడు ప్రశాంతంగా ఉంది. ఇజ్రాయెల్%-%హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా సమకూరిన విజయాన్ని శాంతిగా మలచుకోవాల్సిన బాధ్యత మీదేనంటూ ఇజ్రాయెల్ పార్లమెంటు కెన్‌సెట్‌నుద్దేశించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పటం... ఆయన గత కాలపు అధ్యక్షులందరికన్నా గొప్ప స్నేహితుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కీర్తించటం ప్రపంచ ప్రజానీకమంతా వీక్షించింది.హమాస్ చెరలో మిగిలిన 20మంది ఇజ్రాయెల్ పౌరులూ విడుదల కావటం, అటు ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న దాదాపు 10,000 మంది పాలస్తీనా పౌరుల్లో 1,718 మందిని ఆ దేశం విడుదల చేయటం పూర్తయింది. విముక్తులై సొంతగడ్డపై అడుగుపెట్టిన బందీలకూ, ఖైదీలకూ లభించిన అపూర్వ స్వాగతాలు గమనిస్తే వారి కోసం అయినవారు ఎంత ఆత్రంగా నిరీక్షించారో అర్థమవుతుంది. బందీలది రెండేళ్ల చెర అయితే ఖైదీలది అంతకన్నా చాలా ఎక్కువ. వారిలో మూడేళ్ల నుంచి ఇరవయ్యేళ్ల వరకూ జైళ్లలో మగ్గుతున్నవారున్నారు. పలువురికి తిరిగి పాలస్తీనాలో అడుగుపెట్టేందుకు అనుమతి లేదంటూ ఈజిప్టుకు తరలించారు. అసలు చాలామందికి వెళ్లి నివసించేందుకు కొంపా గోడూ లేవు. అవన్నీ క్షిపణి దాడుల్లో కుప్పకూలాయి.శాంతి అంటే కేవలం యుద్ధం లేకపోవటమో, కాల్పుల విరమణకు అంగీకరించ టమో కాదు. పశ్చిమాసియాకు సంబంధించినంతవరకూ అదెంత మాత్రమూ సరిపోదు. ఎందుకంటే అక్కడ ఎంత త్వరగా కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందో, అంత త్వరగానూ ఉల్లంఘనలు కూడా మొదలైపోతాయి. యుద్ధానికీ, యుద్ధానికీ మధ్య ఏర్పడే తాత్కాలిక ఉపశమనంగా అది మారిపోయింది. 1978లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న జిమ్మీ కార్టర్ కాలంలో కుదిరిన క్యాంప్ డేవిడ్ ఒప్పందం మొదలుకొని ఇందుకు ఎన్ని ఉదాహరణలైనా చూపవచ్చు. చిత్రమేమంటే 1993లో కుదిరిన ఓస్లో%-%1 ఒప్పందం ద్వారా ఇజ్రాయెల్ ఉనికిని పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్‌ఓ) గుర్తించగా, పాలస్తీనా ప్రజలకు 'నిజమైన ప్రతినిధి'గా పీఎల్‌ఓను ఇజ్రాయెల్ గుర్తించింది. కానీ అందువల్ల పీఎల్‌ఓకు ఒరిగింది లేకపోగా, అది వలసవాద పోలీసు దళంగా మిగిలింది.దాన్ని నీరుగార్చేందుకు అనంతర కాలంలో హమాస్‌కు పురుడుపోసింది కూడా ఇజ్రాయెలే. 1995 నాటి ఓస్లో%-%2 ఒప్పందమూ ఇంతే. ఇలా ఇరుపక్షాల మధ్యా కుదిరిన మధ్య వర్తిత్వాలూ, రాజీలూ అసంఖ్యాకం. కానీ వైమానిక, క్షిపణి దాడులు వాస్తవం... శాంతి మిథ్య. ఇజ్రాయెల్‌కు నిరంతరాయంగా అమెరికా సైనిక సాయం అందుతూనే ఉంటుంది. హమాస్ ఉగ్రదాడి తర్వాత 2023 నుంచి ఇంతవరకూ ఇజ్రాయెల్‌కు లభించిన అమెరికా సైనిక సాయం విలువ 2,200 కోట్ల డాలర్ల పైమాటే.తాజా ఒప్పందం హమాస్ 72 గంటల్లో తన దగ్గరున్న బందీలందరినీ విడుదల చేయాలని, చనిపోయివుంటే మృతదేహాలు అప్పగించాలని నిర్దేశించింది. కానీ మొత్తం 20 అంశాల్లోనూ ఇజ్రాయెల్‌కు నిర్దిష్ట కాలపరిమితిని సూచించే ప్రతిపాదనలేవీ లేవు. అసలు స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుపై స్పష్టత లేదు. ధ్వంసమైన ఆవాసప్రాంతాల పునర్నిర్మాణం సంగతి, జవాబుదారీతనం ఊసు లేదు.ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా గాజాను తీర్చిదిద్దుతామని ఇప్పటికే ట్రంప్ చెప్పారు. దాని ప్రసక్తి ఇందులో లేకపోయినా చివరకు ఆ దిశగా పావులు కదిపేలా పరిణామాలు ఉండబోతాయన్నది స్పష్టం. అటు షర్మ్ అల్ షేక్‌లో ఆర్భాటంగా జరిగిన శిఖరాగ్ర శాంతి సదస్సుకు నెతన్యాహూ రాకపై తుర్కియే, ఇరాక్‌లు అభ్యంతరం చెప్పటంతో చివరి నిమిషంలో ఆయన ఆగిపోవటమైనా... ఈ సదస్సుకు ఆఖరి నిమిషంలో ఆహ్వానం అంది వచ్చిన పాలస్తీనా అధ్యక్షుడు మహ్మూద్ అబ్బాస్ ప్రేక్షకుడిగా మిగిలిపోవటమైనా జరగబోయేదేమిటో సూచిస్తోంది.ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ చొరవ తీసుకుని ట్రంప్ దగ్గరకు ఆయన్ను తీసుకెళ్లటం, వారిద్దరూ కొన్ని సెకన్లు సంభాషించుకోవటం చిన్నపాటి ఓదార్పు. ఎన్ని లోటుపాట్లున్నా ఇప్పుడు కుదిరిన ప్రశాంతత శాశ్వతం కావాలని ఆశించనివారంటూ వుండరు. అది సాకారం కావాలంటే ప్రపంచ ప్రజాభిప్రాయం ఇంకా పదునెక్కాలి. దురాక్రమణలు కనుమరుగై స్వేచ్ఛాయుత పాలస్తీనా దిశగా అడుగులు పడాలి.

# నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన

**మొదటిపేజీ తరువాయి** - 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందని, గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారని తెలిపారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని, దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టుబడి అని చెప్పారు.ఆ తప్పులు సరి చేయడానికే చాలా సమయం : విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామని, రేపు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి



రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుంది : రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.

**శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ :** గురువారం ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం చెప్పారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని, తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని చెప్పారు. గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేశ్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్సులో మంత్రులు, నేతలు చెప్పారు.

# సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక

**మొదటిపేజీ తరువాయి** - ఈ ప్రాజెక్టు కేవలం రాష్ట్రానికే కాదని, యావత్ భారతదేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడితోనే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48 వేల కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని వివరించారు. "గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చినట్లే, ఇప్పుడు గూగుల్ విశాఖ దశను మార్చబోతోంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ భారీ ప్రాజెక్టును సాధించడం వెనుక సీఎం చంద్రబాబు దార్శనికత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి ఉందని లోకేశ్ తెలిపారు. గూగుల్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల్లో కీలక సవరణలు చేసిందని, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంపూర్ణ సహకారం అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే ఇంత వేగంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని అన్నారు.

**గత వైసీపీ ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు**

గత వైసీపీ ప్రభుత్వంపై ఈ సందర్భంగా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి గూగుల్ రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఆ సంస్థకు వ్యతిరేకంగా మెయిల్స్ పంపారని ఆయన ఆరోపించారు. వారి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదని, పెట్టుబడిదారులు భయపడి పారిపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చామని అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై ప్రతి వారం ఒక కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

# నకిలీ మద్యం నివారణకు మరిన్ని కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి** - రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం మరింత కఠిన తరం చేసింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌లో స్కాన్ చేశాకే దుకాణ దారులు మద్యాన్ని విక్రయించాలని నిబంధన అమల్లోకి తెచ్చింది. ప్రతి దుకాణం, బార్ ముందు బోర్డులు పెట్టాలని నిర్దేశించింది. తనిఖీల వివరాల నమోదుకు రిజిస్టర్ ఏర్పాటు సహా అబ్కారీ శాఖ అధికారులు రోజూ సంతకం చేయాలనే నిబంధన అమల్లోకి తెచ్చింది. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం సరికొత్త కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిబంధనలు తీసుకువచ్చింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలు అమల్లోకి తెస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పేరిట ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని ప్రభుత్వం నిబంధన విధించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో తెలిపింది.

**ప్రతి మందు దుకాణం ముందు బోర్డులు :** ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని తెలిపింది. "ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం" అని బోర్డులు పెట్టాలని నిర్దేశించింది. వినియోగదారులకు విక్రయానికి ముందే, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ యొక్క ప్రామాణికతను ధృవీకరించాలని ఆదేశించింది. మద్యం బాటిల్‌పై సీల్, మూత, హెూలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. ప్రతి దుకాణం, బార్‌లో "డైలీ లిక్కర్ జెన్యూన్?నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్" అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అమ్మిన మంద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్, రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపింది. క్యూఆర్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా ఆ వివరాలను రియల్-టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధనల్లో తెలిపింది.రోజూ ర్యాండం విధానంలో తనిఖీలు : ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని తాజాగా ప్రభుత్వం ఆదేశించింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని సూచించింది. మద్యం తయారీ డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరుకులోని కనీసం 5% బాటిళ్లను స్కాన్ చేయాలని నిబంధన అమల్లోకి తెచ్చింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో స్పష్టం చేసింది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

**నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు :** తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యం పై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని నిబంధనల్లో తెలిపారు. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ప్రభుత్వం ఆదేశించింది. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని స్పష్టం చేసింది. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మద్యం షాపుల ముందు లిక్కర్ చెకింగ్ డివైజ్?లు : ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో రాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైఎస్సార్సీపీ నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచీ జరగడం దురదృష్టకరమని చెప్పారు. అన్ని మద్యం షాపుల ముందు లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా ఆ డివైజ్‌లలో చెక్ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తున్నారని, ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.జగన్ జె బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశాడని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనార్ధన్ లాకప్?లో ఉండగా జోగి రమేష్ పేరు చెపుతాడని ఎలా తెలుసని మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు.

# మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్

**మొదటిపేజీ తరువాయి** - కూడా ఒకరని గుర్తుచేశారు. అహేరీ సిరోంచాకు భూపతి, మేధోపరమైన మద్దతు లాజిస్టిక్‌లను అందించారని వివరించారు.మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి 60 మంది నక్సలైట్లతో కలిసి లొంగిపోయారు. ఈయన నక్సలైట్లను నియమించడం, దాడులకు ప్రణాళికలు రచించేవారు. గత నెల రోజులుగా ఆయనను జనజీవన స్రవంతిలోకి రావాలని మా పోలీసులు మాట్లాడారు. ఆయన కూడా అగ్రనాయకత్వం నక్సల్ వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని చెప్పి లొంగిపోయారు. మహారాష్ట్రలో నక్సలిజానికి వెన్నుముక విరిగిపోయింది. దీని తర్వాత ఛత్తీస్?గఢ్?లో ఉన్న నక్సలైట్లు కూడా లొంగిపోయేందుకు చూస్తారు. ఈ సందర్భంగా గడ్చిరోలి పోలీసులకు రూ. కోటి నజరానా ప్రకటిస్తున్నాం.

**ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం హర్షం :** మావోయిస్టు అగ్రనేత సహా 60 మంది లొంగిపోవడంపై ఛత్తీస్?గఢ్? ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ స్పందించారు. "61మంది నక్సలైట్లు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నాయకత్వంలో చేసిన కృషికి ఫలితంగానే నక్సలిజం అంతం కాబోతుంది. ఆ ప్రక్రియలో ఇదో కీలక మైలురాయి." అని ఆయన అన్నారు. మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట మంగళవారం లొంగిపోయారు. ఆయుధాలను వీడి 60 మంది మావోయిస్టులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు ఈయన మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో చేరారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల వేణుగోపాల్? బహిరంగ లేఖలు రాస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్ బ్యూరో నుంచి బయటకు వచ్చారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడిన ఆయనపై వందకు పైగా కేసులు ఉన్నాయి.

# కేసీఆర్ ఫొటో లేకుండానే 33 జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం





**మొదటిపేజీ తరువాయి** - ఇంకా సాధించలేకపోయామని ఆమె వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లో 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక చైతన్యం కోసమే ఈ యాత్ర అని స్పష్టం చేశారు. తమ దారులు వేరైనప్పుడు కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం సముచితం కాదని భావించినట్లు తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయని అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని కవిత అన్నారు. నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైనవారని, వారికి అన్నీ విషయాల పట్ల అవగాహన ఉంటుందని కవిత అన్నారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు లంకల దీపక్?రెడ్డి పేరును ఆ పార్టీ హైకమాండ్ ఖరారు చేసింది. పార్టీ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇప్పటికే తమ అభ్యర్థులను కాంగ్రెస్?, బీఆర్ఎస్?లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ అభ్యర్థిని ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది.గతంలోనూ పోటీచేసిన దీపక్? రెడ్డి : 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బీఆర్ఎస్? ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మృతితో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన పోలింగ్ నిర్వహించి 14న ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు.

# 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర




**మొదటిపేజీ తరువాయి** - అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామని తెలిపారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు."2040 నాటికి స్వదేశీ సిబ్బందితో చంద్రుడిపై మిషన్ పూర్తి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ఇచ్చారు. దీని ద్వారా మన పౌరులను చంద్రుడిపైకి దింపి సురక్షితంగా తిరిగి తీసుకురావాలి. మోదీ స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో అంతరిక్ష రంగానికి సంస్కరణలు ప్రవేశపెట్టారు. భారతీయ అంతరిక్ష కేంద్రం 2035 నాటికి అందుబాటులోకి వస్తుంది. అంతరిక్షంలో ప్రారంభ మాడ్యూల్స్ 2027 నాటికి అందుబాటులోకి వస్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం అంతరిక్ష రంగంలో కేవలం ఒకటి లేదా రెండు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై 300 కంటే ఎక్కువ మంది పనిచేస్తున్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయి. 35 సంవత్సరాల క్రితం కంప్యూటర్ విప్లవాన్ని ఎవరూ ఊహించనట్లుగా, అలాగే , రోబోటిక్స్ అంతరిక్ష పరిశోధన తదుపరి యుగాన్ని నిర్వచిస్తాయి"

# పండగ ఆఫర్లతో సైబర్ వల

**మొదటిపేజీ తరువాయి** - పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం



**మొదటిపేజీ తరువాయి** - వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని వివరించారు.ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు అందరూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.

## ఖర్గేను మరోసారి కలిసి పరామర్శించిన అనిరుధ్ రెడ్డి.

గతంలో బెంగుళూరులో కలిసిన అనిరుధ్,

తాజాగా ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే,

రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి పరామర్శ



**జడ్చర్ల, అక్టోబర్ 15:** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను బుధవారం ఢిల్లీలో కలిసి మరోసారి ఆయనను పరామర్శించామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. అనారోగ్య కారణాలతో చికిత్స పొంది కోలుకున్న ఖర్గేను అనిరుధ్ రెడ్డి ఇదివరకు బెంగుళూరు లోని ఖర్గే నివాసంలో కలిసి పరామర్శించి వచ్చారు. అప్పట్లో ఆయన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఖర్గేను పరామర్శించారు. తాజాగా బుధవారం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ, మహబూబ్ నగర్ ఇంచార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డితో కలిసి మరోసారి ఖర్గేను కలిసి పరామర్శించారు. ఆయన పూర్తి స్థాయిలో కోలుకొని పార్టీని ముందుకు నడిపించాలని, బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసేలా దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించామని అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ శిక్షణ



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి** అక్టోబర్ 15బీహుజురాబాద్ మండలం సింగపూర్ కిట్స్ కాలేజీలో గత మూడు రోజులుగా ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు స్వయంగా ముందడుగు వేసి, ఈ మూడు రోజుల శిక్షణలో ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లకు బదులుగా స్టీల్ గ్లాస్ మరియు స్టీల్ ప్లేట్ తీసుకుని టీ త్రాగడం, భోజనం చేయడం ద్వారా ఆదర్శం చూపించారు. ఈకార్యక్రమాన్ని ప్రేరేపించి,ఉపాధ్యాయులను ప్రోత్సహించిన కుమ్మరికుంట సుధాకర్, స్కూల్ అసిస్టెంట్, %గ్రానూ% దుద్దెనపల్లి గారి మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయులు పర్యావరణ హిత దృక్పథాన్ని ఆచరణలో చూపుతూ ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించారు. "పిల్లలకి పాఠశాలల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాలంటే, ముందుగా మనమే అలవాట్లలో మార్పు తీసుకురావాలి" అని ఉపాధ్యాయులు ఈసందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్గా మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి, ఆర్పీలు ఏ. సురేందర్, మహేందర్, యస్. రాజేందర్ మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కిట్స్ సింగపూర్ లో డిజిటల్ లెర్నింగ్ శిక్షణకు తోడు సామాజిక బాధ్యతతో కూడిన పర్యావరణ జాగృతి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి పర్యటన.





**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్:** మిడ్జిల్ మండలంలో మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి గారు వేముల గ్రామంలో పార్టీ గ్రామ ముఖ్య నాయకులు దదనంపల్లి శాంతయ్య మనుమరాలు జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. అనంతరం మున్ననూర్ గ్రామ పార్టీ నాయకులు బండారు యాదయ్య తల్లి చెట్టెమ్మ మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించార వెలుగోమ్ముల గ్రామానికి చెందిన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి సోదరుడు రాంరెడ్డి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. రిటైర్డ్ ఉద్యోగికి తీవ్రగాయాలు.

పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బండారి కొమురయ్య.







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి,** అక్టోబర్ 15బీపరకాల క్రాస్ రోడ్డులో గల ఆర్టీసీ బస్సు బైకును ఢీకొట్టగా,వ్యక్తి బస్సుకింద పడి ప్రాణాలతో బయటపడిన ఘటన హుజురాబాద్ పట్టణంలోని పరకాల క్రాస్ వద్ద బుధవారం రోజు జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బండారి కొమురయ్య పరకాల క్రాస్ వద్దకు చేరుకోగా, వరంగల్ నుంచి హుజురాబాద్ కు వస్తున్న వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. బస్సు వెనుక టైర్లకింద బైక్ పడిపోగా, కొమురయ్య బస్సు రెండు టైర్ల నడుమ ఖాళీ భాగంలో ఇరుక్కుపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే ఇరుక్కున్న బాధితుడిని బయటకు తీసి, 108 కు సమాచారమివ్వగా, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, కొమురయ్య తలకి, కాలికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## చికటిమల్ల రాములు గురుస్వామికి ఘన సన్మానం



**తెలంగాణ సేన** వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మన్, ఐ వి ఎఫ్ పట్టణ అధ్యక్షులు, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ఆర్గనైజింగ్ సెక్రటరీ, నంది అవార్డు గ్రహీత, చీకటిమల్ల రాములు గురుస్వామి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ,పాల్గొన్నారు, వాసవి క్లబ్ సభ్యులు, ఐ వి ఎఫ్ సభ్యులు ఫ్రూట్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్ జిల్లా నాయకులు పడకంటి సందీప్ ,మంచుకొండ వినోద్, అర్థం నవీన్, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్,జోన్ చైర్మన్ ఆకుల రమేష్,మాజీ అధ్యక్షులు పాలకుర్తి వేణుమాధవ్ కార్యదర్శులు బిజ్యాల శ్రీనివాస్,బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**బైంసా:అక్టోబర్ 15:తెలంగాణ సేన న్యూస్:** మహనీయుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని ఆర్.ఎం.పి అసోసియేషన్ బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ సూచించారు, దమ్మ చక్ర పరివర్తన దినోత్సవం శుభ సందర్భంగా గోపాల్ నగర్ కాలనీలో సంఘర్ష యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత బుద్ధుడు చూపించిన మార్గంలో ప్రయాణించి అభివృద్ధికి మార్గదర్శకులు గా ఉండి ఆదర్శంగా నిలవాలని సూచించారు, ఈ కార్యక్రమం పురస్కరించుకొని కాలనీలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నరువాడే అవధూత్ పాటిల్,కపిల్ దగడే, సుమిత్ మందేల్, కిరణ్ గోనే రావు, ఆకాష్ మదినే, అశోక్ చంద్రీకర్, డాక్టర్ విజయ్ కుమార్ అర్కులవార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రపంచ ఆహార దినోత్సవం



**(అక్టోబర్ 16)** ప్రపంచంలో అతిభయంకరమైనది,, ప్రమాదకరమైనది ఆకలి, ఆకలి చావులు ఉండొద్దు, ఆకలితో ఎవ్వరూ పస్తులుండొద్దు, ఆకలితో బాధపడేవారికి అవగాహన కలిపించేలా చర్యలను ప్రోత్సహించడం కోసం ఐక్యరాజ్యసమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ 1979లో అక్టోబర్ 16ని ప్రపంచ ఆహార దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నందున, వ్యవసాయ ఉత్పత్తిని స్థిరంగా పెంచడానికి, ఆహార నష్టాలు మరియు వ్యర్థాలను తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ ఆకలి మరియు పోషకాహార లోపంతో బాధపడుతున్న వారందరికీ పోషకమైన ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసికోవడానికి కృషి చేయడానికి ప్రయత్నం చేస్తుంటాయి. ప్రతి ఏటా ఒక నిర్దిష్టమైన నినాదంతో ప్రణాళికలను సిద్ధం చేస్తూ ప్రజలలో అవగాహనా కలిపిస్తుంటారు. అందులో భాగంగా ఈ 2025వ సంవత్సరంకు గాను మెరుగైన ఆహారం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలిపి అనే నినాదంతో కోనసాగుతుంది, ఎవ్వరు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని ప్రణాళికలు సిద్ధం చేసినా ప్రజలలో మార్పు రానంతవరకు నిరుపయోగమే అవుతాయి. ఒక వైపు ఆకలి చావులు, మరోవైపు ఆహారం వృధా చేస్తున్న వారిసంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. ఆకలి విలువ తెలియకపోవడం, ఆహారం విలువ తెలియకపోవడం, భవిష్యత్ పట్ల అవగాహనా లేకపోవడం వలన ఆహారాన్ని వృధా చేస్తున్నారు. నానాటికి భూమిలో సారం తగ్గుతుంది, ప్రకృతిలో అనేక పెనుమార్పులు సంభవిస్తున్నాయి, ఆహారకోరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పద్ధతులు, భవిష్యత్తులో సంభవించే పరిస్థితులను చిన్నారులకు విధ్యాభ్యాసంలోనే ఒక భాగంగా చేర్చి బోధిస్తే ఆకలి, ఆహారం పట్ల పూర్తీ అవగాహనా వస్తుంది.

జీవకోటి ప్రాణులకు శక్తీ అందించేది ఆహారమే. మరి ముఖ్యంగా మానవాళికి ఆహారం అందిస్తున్న ఈ ఆహార దినోత్సవం సందర్భంగా కష్టాలను, నష్టాలను ఓర్చుకొని రైతులు అంకితభావంతో పంటను పండించే రైతులకు కృతజ్ఞతలు చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆహారం మనిషి మనుగడకు జీవనాడి, అలాంటి ఆహారం పట్ల శ్రద్ధ వహించడం, ఆహారం కోసం నీరును ఆదాచేయడం, ప్రతిఒక్కరు చేయాల్సిన బాధ్యత. సురక్షితమైన, పోషకమైన మరియు సాంస్కృతికంగా తగిన ఆహారాన్ని పొందాలంటే ఖచ్చితమైన ఆహార భద్రత అవసరమనే వాస్తవాన్ని గుర్తెరగాలి. ఆరోగ్యకరమైన ఆహారం, ఆరోగ్యకరమైన జీవనం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు, ఆహారాన్ని ఇతరులతో పంచుకోండి, వారి ప్రాణాలను కాపాడండి. ఆహారం పట్ల ఆలోచన, ఆచరణ రేపటి ఆహార భద్రతకు పునాది.

## బీసీ జెఏసి పిలుపు మేరకు ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేయాలి..

బీసీ జేఏసీ చైర్మన్,బీసీ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు



**డోర్నకల్,తెలంగాణ సేన ప్రతినిధి::** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ బందును విజయవంతం చేయాలని బిసి జేఏసీ చైర్మన్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు పిలుపునిచ్చారు, బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా మనం పోరాటం చేయడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేయడం జరిగింది, బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతికి చెందిన కొందరు నేతలు మన బిసి రిజర్వేషన్లను కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని, మనని అడుగడుగునా అవమానిస్తున్నారని,ఐదు శాతం లేనటువంటి రెడ్డి వాళ్ళు 60% ఉన్న బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన పార్టీలు బీసీల పట్ల చిన్నచూపు చూపుతూ తమాషా చేస్తున్నారని, అన్నారు,ఇలాంటి కీలక సమయంలో మన బీసీల భవిష్యత్తు కోసం మన జాతి ఆత్మగౌరవం కోసం హైకోర్టు తీర్పును నిరసిస్తూ అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలు కల్పించాలని, ప్రధాన డిమాండ్లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈనెల 18వ తారీఖున తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం జరిగిందని. ఈ బంద్ నేటి మన బిడ్డల భవిష్యత్తు కోసమే మన ఆత్మ గౌరవాన్ని చాటడానికి మన బీసీల ఐక్యతను మరొకసారి రుజువు చేస్తూ నేటి నుంచి 18వ తారీఖున నిర్వహించే రాష్ట్ర బంద్ వరకు జరుగు కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు రాంపల్లి అబ్బయ్య, బిఎస్ రాజు, మరిపెడ మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్,ప్రధాన కార్యదర్శి కొత్తకొండ భరత్, రామచంద్రయ్య,యూత్ అధ్యక్షులు పవన్,సాయి, లింగమూర్తి,అర్జున్, ప్రవీణ్ ,బీసీ యువ నాయకులు పాల్గొన్నారు.

## గిర్నిబావిలో బీసీ నినాదాలతో కిక్కిరిసిన వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి

రాస్తారోకో లో పాల్గొన్న బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తెలంగాణ సేన** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై నిర్వహించిన రాస్తారోకో ధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని బీసీ సంఘాల నాయకులు మరియు బీసీ కుల సంఘాలతో బీసీ సంఘాల నాయకులు మరియు బీసీ కుల సంఘాలతో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పై దాదాపు గంటపాటు జరిగిన ధర్నా రాస్తారోకో లో బీసీ నినాదాలతో ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు కిక్కిరిసి నిలిచిపోయాయని అన్నారు. బీసీల రిజర్వేషన్లను అగ్రవర్ణ కులాలకు చెందిన దుర్మార్గులు హైకోర్టు లో పిటిషన్ వేసి బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకున్నారని హైకోర్టులో స్టే వచ్చే విధంగా చేసిన అగ్రవర్ణాల కుట్రలను తెలంగాణ బీసీ సమాజం తిప్పి కొట్టే విధంగా రాస్తారోకో ధర్నాలతో మన రిజర్వేషన్ లను సాధించుకునే వరకు పోరాటాలు చేయాలని అన్నారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు ఏకమై రేపు అనగా ఈనెల 18న బిసి జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయడంలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, జిల్లా నాయకులు కోరే రాజేష్ కురుమ, ద్యాగం శివాజీ, మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, మండల కార్యదర్శి మొకిడే శ్రీకాంత్, మండల యూత్ అధ్యక్షులు బండారి ఉదయ్ కిరణ్, మహ్మదాపురం గ్రామ అధ్యక్షుడు నన్నరాజు, మండల నాయకులు బండారి ప్రకాష్, ముత్యాల స్వామి, ముదిరాజ్ బండారి రమేష్, కోంద్రోజు చంద్రమౌళి, మెరుగు కట్టమల్లు, పాలడుగుల రాజేందర్, గుండెకారి నర్సింగరావు, భువనగిరి కమలాకర్, ఇజ్జగిరి నరేష్, లకిడే రాజు, బూర్గుల రాజబాబు, ఎలిసోజు శ్రీనివాసాచారి, ఇజ్జగిరి నాగరాజు, నల్ల రవీందర్ గంగుల రవీందర్ మెరుగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొల్లిబొత్తుల దేవదాసు ప్యానెల్ ఇంటింటి ప్రచారం



**తెలంగాణ సేన** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సహకార సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు రెండుసార్లు సంఘానికి అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన బొల్లిబత్తులదేవదాసు గారి ప్యానల్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ లోని బీడీ కాలనీలో పద్మశాలి కులస్తుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో ముఖ్యంగా మచ్చలేని వ్యక్తి ఉపాధ్యాయ పదవి విరమణ పొందిన దేవదాసు గారిని గెలిపించాలని కుర్చీ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి పద్మశాలి కులస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ముందుండే వ్యక్తి అని ఆదివారం 19వ తారీకు జరిగే పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్ష పదవిని ఆశిస్తున్న దేవదాసు గారు మరియు వారి యొక్క ప్యానెల్ కోట కిషోర్ గడిపల్లి ఎల్లంరాజు మరియు దేవసాని హనుమందాస్ సబ్బని నరేష్ లు వారితోపాటు యువజన సంఘం నాయకులు కార్యకర్తలు కలిసి ప్రచారం చేస్తున్నారు ప్రచారంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గాడి పల్లి అనూప్ తో పాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు ఇంటింటి వెళ్లి ప్రచారం చేస్తున్నారు గెలుపు దిశగా దేవదాస్ ప్యానెల్ కుర్చీ గుర్తు ప్రజల్లోకి దూసుకుపోతుందని ప్రతి ఒక్కరూ ఆదరిస్తున్నారని పద్మశాలలకు సంబంధించిన ఫంక్షన్ హాల్ అలాగే అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి త్వరథీ గతినపూర్తి చేస్తానని తెలిపిన అధ్యక్ష అభ్యర్థి దేవదాస్ గారు అలాగే వారి కార్యవర్గం సభ్యులు కూడా పద్మశాలి కులస్తులందరి సమస్యలు తీర్చడానికి ముందు ఉంటామని ఒక్క అవకాశం తమ అమూల్యమైన ఓటును కుర్చీ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో ఆదివారం జరిగే పోలింగ్లో వేసి గెలిపించాలని వారు కోరారు ఇంకా నాలుగు రోజుల పాటు ప్రచారం కొనసాగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో ఉన్న పద్మశాలి కుల బాంధవుల ఇండ్లలోకి వెళ్లి తమ ప్యానల్ అయిన కుర్చీ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నట్లు ముందుగా పద్మశాలి ఫంక్షన్ హాల్ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని ఇప్పటివరకు గత పది సంవత్సరాల్లో ఫంక్షన్ హాల్ పనులు ప్రారంభమయ్యాయి కానీ ఇంకా పూర్తి చేయలేదని గతంలో పద్మశాలి అధ్యక్షులుగా చేసిన వారు ఎవరు కూడా దాన్ని పూర్తి చేయలేదని రిటైర్డ్ హెడ్మాస్టర్ గా సంఘానికి సేవలు అందిస్తున్న దేవదాసు గారిని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని వారు కోరుతున్నారు కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్నారు

## రాజన్న ఆలయం రాతి కట్టాడాల తో నిర్మించాలి

చారిత్ర కట్టడాలకు నిలయం రాజన్న ఆలయం

అభివృద్ధిలో భాగంగా కాంక్రీటు సిమెంటు కట్టడాలు వాడితే సహించేది లేదు

భక్తుల మనోభావాలకు భంగం కలిగించవద్దు

శైలజా రామయ్యర్ కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పట్టణ శాఖ



**వేములవాడ, అక్టోబర్ 15 (తెలంగాణ సేన) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని, సిమెంటు కాంక్రీటు కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం అలగడమే కాకుండా, సుదురా ప్రాంతాల నుండి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ టిఆర్ఎస్ పట్టణ శాఖ పేర్కొంది. ఇందులో భాగంగా బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్య గారికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలాలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని, భక్తి భావం పెంపొందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారు... దీనివల్ల ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 16-10 - 2025

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**ముధోల్:అక్టోబర్ 15:తెలంగాణ సేన న్యూస్** మండల కేంద్రమైన ముధోల్లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించిన అబ్దుల్ కలాం జీవితం ఎంతోమందికి ఆదర్శమని ఎన్నో రకాల క్షిపణులు రూపొందించి శాస్త్ర సాంకేతిక రంగాన్ని బలోపేతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ చైర్మన్ భీమ్రావు దేశాయి, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ పై అవగాహన తప్పనిసరి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగులు, సిబ్బందికి సదస్సు



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 (తెలంగాణ సేన) :** సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వయంగా సీపీఆర్ చేసి చూపించగా, ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయిన పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితే ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

వాహనాలు తనిఖీలు బాసర టీ.సాయికుమార్



**తెలంగాణ సేన అక్టోబర్ 15 ( బాసర ప్రతినిధి)** నిర్మల్ జిల్లా: బాసరలోని నయాగవు రోడ్డు . పోలీసుల విస్తృత తనిఖీలు చేశారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి వాహన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉంచాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా.మైనర్లకు వాహనాలు ఇచ్చినా చర్యలు తప్పవని సూచించారు వారి యొక్క తల్లిదండ్రులను కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాన్ని సిజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు బాసర పోలీస్ సిబ్బంది %వానా% టీ సాయికుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు

## నాగభూషణ విద్యాలయంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**బాసర, అక్టోబర్15 :తెలంగాణ సేన న్యూస్:** భారత దేశ మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సులోచన డా. ఏ.పి. జె.అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఏ.పి.జె. అబ్దుల్ కలాం విశ్వ విఖ్యాత శాస్త్రవేత్త అని వారు మన దేశానికి క్షిపణి వ్యవస్థను అందించారని, ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని కొనియాడారు. కలాం జీవితం, విద్య, దేశసేవ, సైన్స్ పట్ల ఆయనకున్న ఆసక్తి గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పేదరికంలో ఉన్నా ఉన్నత స్థాయికి ఎదిగిన కలాం జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ, విద్యార్థులను కష్టపడి చదువుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, గోపాల్, రాజేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోండి

పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ.



**ముధోల్, అక్టోబర్ 15,తెలంగాణ సేన న్యూస్:** ముధోల్ :మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో గురువారము ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను సద్వినియోగము చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయం ఆవరణలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు భైంసా ప్రైవేట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. చర్మ సంబంధిత వ్యాధులు,ఇతర వాత సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు కలిగిన వారు ఆయుర్వేద వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ జోష్!.

సునీతమ్మ నామినేషన్ దాఖలయింది..ఇక గెలుపే మిగిలింది!"




**తెలంగాణ సేన న్యూస్** /జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. షేక్పేట్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేస్తూ ఆమెతో పాటు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబ సభ్యుడు దూరమైతే పార్టీ నిలబడదు అనేవారికి ఈ ఎన్నికలు సమాధానం. మాగంటి సునీత గోపీనాథ్ గారిని ఒక వ్యక్తిగా కాదు, మా పార్టీగా భావించి ఈఎన్నికలను ఎదుర్కొంటున్నాం అని అన్నారు. జూబ్లీహిల్స్ గడ్డ మళ్లీ గులాబీ పతాకాన్ని ఎగరేయబోతోందనే విశ్వాసంతో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. మాగంటి సునీత నామినేషన్తో గులాబీ శిబిరం మరింత ఉత్తేజభరితంగా మారింది.

## భైంసా హిందూ ఉత్సవ సమితి సేవలు అభినందనీయం

ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



భైంసా:అక్టోబర్ 15:తెలంగాణ సేన న్యూస్. భైంసా: పట్టణంలో హిందూ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను పట్టణంలోని ఆర్ఎస్ఎస్ విహెచ్పి హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడ్డ హిందూ ఉత్సవ సమితి సభ్యుల సేవలు అభినందనీయమని ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అన్నారు మంగళవారం రాత్రి భైంసా పట్టణంలోని వేదం తపోవనం పాఠశాల ఆవరణను ఏర్పాటు చేసిన హిందూ ఉత్సవ సమితి సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు భైంసా పట్టణంలో గణేష్ చతుర్థి దుర్గా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి హిందూ ఉత్సవ సమితి సభ్యులు రాత్రింబవళ్లు కష్టపడి ప్రశాంతంగా ముగిసేలా తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు హిందూ ఉత్సవ సమితి సభ్యులకు వేదం పరివార్ తరపున శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ సాదుల కృష్ణ దాస్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పెండేఫ్ కాశీనాథ్ సీనియర్ నాయకులు మాందాని విహెచ్పి అధ్యక్షుడు డాక్టర్ మైపాల్, చింతపండు మహేష్ తో పాటు భైంసా పట్టణ ప్రముఖులు ఉత్సవ సమితి సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

200 యూనిట్ల పాడి గేదెలు ఇప్పటికే పంపిణీ చేశాము

ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించేందుకు చర్యలు

కోనరావుపేట మండలం పల్లిమక్తలో

గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

హాజరైన కలెక్టర్ ఎం హరిత









**కోనరావుపేట, అక్టోబర్ 15 (తెలంగాణ సేన) :** రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం పల్లిమక్తలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ ఎం. హరిత హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతులు వ్యవసాయంతోపాటుగా పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు. పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మధ్య మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు పాడి పరిశ్రమ కింద ఉపాధి కల్పించేందుకు ఇటీవల ఆ శాఖ మంత్రిని కలిశామని వివరించారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విప్ తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విప్ తెలిపారు. సాగుకు అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడమని గుర్తు చేశారు. ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని పేర్కొన్నారు. కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు. మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు. రుద్రంగి కలికోట సూరమ్మ చెరువుకు రూ. 75 కోట్లు మంజూరు చేయగా, పనులు వేగంగా ముందుకు వెళ్తున్నాయని విప్ వెల్లడించారు. నాగారానికి రోడ్డు వేయించామని, పల్లిమక్తలో రూ. 1 కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ ఎం హరిత పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటుగా రైతులు అనుబంధంగా పశువులను పెంచుకోవడంతో ఆర్థికంగా మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వపరంగా అర్హులైన రైతులకు పశువులు, కోళ్లు ఇతర జీవాలను ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రభుత్వం టీకాలు పంపిణీ చేస్తుందని వెల్లడించారు. పశువుల పెంపకందారులు తమ గ్రామాల్లో పశువైద్యాధికారులు నిర్వహించే శిబిరాలకు జీవాలను తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు. పశువులు ఉండే పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దీంతో అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు పశువుల పెంపకం దారులు ఏటా అందజేసే టీకాలను జీవాలకు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య , తహసీల్దార్ ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

నాణ్యత ప్రామాణాలు పాటించకపోతే ఫోరమ్ లో కేసులు వేస్తాం

తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్



**వేములవాడ, అక్టోబర్ 15 (తెలంగాణ సేన) :** వినియోగదారుల సంక్షేమ సంఘం వేములవాడ నూతన కమిటీ నియామకం బుధవారం రోజున జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులుగా గుడిసె ప్రవీణ్, న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాది బొడ్డు గంగరాజు, ఉపాధ్యక్షులుగా న్యాయవాది ముత్యం రాము గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపెల్లి వేణు, కోశాధికారిగా గున్నాల నరేష్, సంయుక్త కార్యదర్శిగా దూస రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా గద్దెపాక గౌరీశంకర్ లను రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ నియామకం చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని గుడిసె ప్రవీణ్ కు, కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వేములవాడ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఉన్న పలు సూపర్ మార్టూరు, సూపర్ మార్కెట్ లు, గడువు ముగిసిన సరుకులను విక్రయించకూడదని, నాణ్యమైన వస్తువులనే విక్రయించాలని తెలిపారు. అలాగే పెట్రోల్ బంకులు వినియోగదారులకు ఉండాల్సిన సౌకర్యాలు, పెట్రోల్ పోయడంలో తక్కువ ప్రామాణికతతో పోయడం వల్ల వినియోగదారున్ని మోసం చేసినట్లే అవుతుందన్నారు. ఇతరత్రా వ్యాపార నిర్వాహకులు నకిలీ వస్తువులు విక్రాయించకుండా, నాణ్యమైన వస్తువులనే ప్రజలకు అమ్మాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లేనివి విక్రయించినట్లయితే సంభంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ఉద్యమం చేస్తామని తెలిపారు. అలాగే ఎవరైనా వస్త్ర వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆఫర్ లు, స్కీములు పెట్టి వినియోగదారులని మోసం చేసినట్లు మా దృష్టికి వస్తే తక్షణమే స్పందించి తగిన శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. బంగారం విక్రయదారులు ధరలు పెరుగుతున్న తరుణంలో ఎప్పటి రేటు అప్పుడే నిర్ణయించి వినియోగదారునికి విక్రాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర కోశాధికారి నందగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనాం పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న మార్కెట్ అధికారులు

ఉదయం నుండి రాత్రి 8గంటలు అయినా ఓపెన్ చేయను మార్కెట్ గేట్లు

కిరాయి ట్రాక్టర్లలతో ధాన్యం తెచ్చుకున్న రైతులుఏమి చేయలేని పరిస్థితుల్లో సగం రేటుకు మద్య దళరిలకు అమ్ముకోవడం జరుగుతుంది

పరోక్షంగా దళారి వ్యవస్థకు సహకరుస్తున్నా మార్కెట్ అధికారులు



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 15:** మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నా వ్యవసాయం మార్కెట్ కు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మార్కెట్ తీసుకొచ్చి అమ్ముదామనుకుంటే మార్కెట్ దళారులతో కుమ్మక్కైన మార్కెట్ దారులు ఉదయం 10 గంటలకు వస్తే రాత్రి 8గం అయినా ఓపెన్ చేయాని మార్కెట్ గేట్లు గేట్లు తేరుచుకోకపోవడంతో కొంతమంది రైతులు మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంతో విరక్తితో ఎంతో ఆరోగ్యాలు పండించిన పంటను మధ్య దళారులకు సగం దరలకు అమ్ముకొని వెళ్లిపోయేలా పరోక్షంగా మార్కెట్లో ఉన్న అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని ఉదయం వచ్చిన నుండి రాత్రి 8 గంటల వరకు కూడా మార్కెట్ గేట్లు ఓపెన్ చేయకపోవడంతో రైతులు ఎంతో కష్టపడి పంటను ట్రాక్టర్ల కిరాయిలు తీసుకొని వస్తే తిరిగి ఇంటికి తీసుకపోలేనీ పరిస్థితుల్లో మధ్య దళారులకు నష్టంతో ధాన్యం అమ్ముకొని పోవాల్సిన పరిస్థితి మార్కెట్లో పనిచేసే అధికారులు కొంతమంది పరోక్షంగా సహకరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇటి విషయం పై మార్కెట్ చైర్మన్ కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు

## కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం





**వేములవాడ, అక్టోబర్ 15 (తెలంగాణ సేన) :** కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ నియోజకవర్గ,బ్లాక్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ అబ్సర్వర్ మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. అనంతరం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి జిల్లా అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ తీసుకున్న ఏఐసీసీ అబ్సర్వర్ శ్రీనివాస్ వి మన్నె. మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుంది కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ,కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుంది ప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుండి అభిప్రాయం స్వీకరించడం జరుగుతుంది. సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా బలపరచడం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుంది. బ్లాక్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరించడం జరుగుతుంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయ్యింది. ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలి అని కోరడం జరిగింది.

## సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నాలుగైదు రోజుల్లో కొనుగోళ్లు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రి



**తెలంగాణ సేన :అక్టోబర్ 15: భైంసా నిర్మల్ జిల్లా :-** భైంసా మార్కెట్ లో సోయాపంటకు ధర లేక రైతులు భారీ స్థాయి లో నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం సోయాకొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతంగానికి మద్దతు ధర కల్పించాలని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వినతి పత్రాన్ని అందించారు బీజే ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబులతో కలిసి వెళ్లి అయన హైదరాబాద్ లో ఇంచార్జి మంత్రి ని కలిశారు. ఇప్పటికే ఆలస్యం అయిందని తక్షణమే కొనుగోళ్ల కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గం లో రైతులు పెద్ద మొత్తం లో సోయా పంటను పండిస్తారని ఇంచార్జి మంత్రి కి వివరించారు. ఆదే విధంగా భారీ వర్షాలతో నష్టపోయిన రైతంగాన్ని అదుకోవాలన్నారు. నాలుగైదు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యేలా ఎమ్మెల్యే గత నాలుగైదు రోజులుగా హైదరాబాద్ లోనే మకాం వేసి మంత్రులకు అధికారులకు సమస్యను విన్నవించారు.

## ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




**భైంసా:అక్టోబర్ 15:తెలంగాణ సేన న్యూస్:** నిర్మల్ జిల్లా ఎస్పీ: డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గారు బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా భైంసా సబ్డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 9 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# ప్రధాని పర్యటనకు 1,800 మంది పోలీసులతో భద్రత




ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ వెల్లడించారు. 1800 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా భారీ భద్రతాఏర్పాట్లు చేస్తున్నట్లు నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ వెల్లడించారు. 1800 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తుఏర్పాట్లుచేసినట్లు పేర్కొన్నారు.శ్రీశైలంలో మంగళవారం పోలీస్,లైజనింగ్‌అధికారులతోభద్రతపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగాఆయనమాట్లా డు తూ.. ప్రధానమంత్రి హెలిపాడ్‌కు చేరుకున్నప్పట నుంచిదర్శనం అనం తరం తిరిగి వెళ్లే వరకు.. ఆయన పర్యటించే ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచిం చారు.కీలక ప్రాంతాలు, కూడళ్లలో సాయుధ బలగాలతో పికెట్ ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని పది సెక్టార్లుగా విభజించి.. సెక్టార్‌కో ఉన్నతాధికారిని ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భారీ భద్రత ఉంటుందని.. రోడ్డు మార్గాలు, కీలక కూడళ్లు, ఆలయ ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సిబ్బందిని నియమించి వారికి బైనాక్యులర్‌తో నిరంతరం పరిశీలించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని.. 24/7 కొనసాగించాలని చెప్పారు. కమాండ్ కంట్రోల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కెమెరాలను పరిశీలించాలని.. ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. హెలీపాడ్, గుడి, శివాజీ స్ఫూర్తి కేంద్రం ప్రాంతాల్లో ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలలో యాక్సెస్ కంట్రోల్ ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ కోసం రూఫ్ టాప్, క్యూఆర్టీ, స్పెషల్ పార్టీలను నియమించుకోవాలని ఆదేశించారు. ప్రధాని పర్యటనకు వచ్చిన సుమారు 1800 మంది పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రత్యేకమైన డ్యూటీ పాసులను జారీ చేసినట్లు చెప్పారు. డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఐడీ కార్డులు ధరించాలని సూచించారు.

# కూటమి నేతలు దోచుకోవడానికే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ



కూటమి నేతలు ఇష్టానుసారంగా దోచుకోవడానికే ఆంధ్రప్రదేశ్‌లోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు పూనుకుంటుందని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. కూటమి నేతలు ఇష్టానుసారంగా దోచుకోవడానికే ఆంధ్రప్రదేశ్‌లోని మెడికల్ కాలేజీలనుప్రైవేటీకరణకు పూనుకుంటుందని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడారు. పేదలకు మంచి వైద్యం అందించడానికే వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని తెలిపారు.ప్రభుత్వ వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చామని, ఐఏఎస్ అధికారులను ప్రభుత్వ ఆస్పత్రులకు ఇన్‌ఛార్జులుగా నియమించామని స్పష్టం చేశారు. కరోనా విపత్తును ధైర్యంగా ఎదుర్కొన్నాం వివరించారు. కూటమి పాలనలో పేదలకు వైద్యం దూరమవుతుందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వాల బాధ్యతని, మెరుగైన వైద్యం పొందటం ప్రజల ప్రాథమిక హక్కు అని గుర్తు చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఒకరికి ఆరోగ్యం పాడైనా అప్పుల పాలుకావల్సిందేనని అన్నారు. ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేదల కోసమేనని పేర్కొన్నారు . వైద్య రంగంలో వైఎస్ జగన్ చేసిన సేవలను శత్రువులైనా అంగీకరించాల్సిందేనని,పలాస కిడ్నీ ఆసుపత్రి, రిసెర్చ్ సెంటర్ ఇందుకు నిదర్శనమని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం మార్చుకోవాలని సూచించారు.

# ముందే కాడి పారేసిన బీజేపీ



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్నది. ఆనవాయితీని అనుసరించి బీఆర్ఎస్ మాగంటి సునీతా గోపీనాథ్‌కు టిక్కెట్ ఇవ్వగా, కాంగ్రెస్ కనీస కనికరం లేకుండా అభ్యర్థిని బరిలో నిలిపింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బాధితులు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని ఖరారు చేయని జాతీయ పార్టీనియోజకవర్గంవైపు కన్నెత్తి చూడని కేంద్ర మంత్రులుపట్టనట్టువ్యవహరిస్తున్నబీజేపీరాష్ట్రఅధ్యక్షు డుఅంటీముట్టనట్టుగాఆపార్టీఎంపీలు, ఎమ్మెల్యేలుకాంగ్రెస్ గెలుపుకోసమేనని రాజాసింగ్ విమర్శలుఏ పార్టీని గెలిపిస్తున్నారంటూ కిషన్‌రెడ్డిపై ఆరోపణలుజూబ్లీహిల్స్‌ఉపఎన్నికనామినేషన్ల ప్రక్రియ జరుగుతున్నది. ఆనవాయితీని అనుసరించి బీఆర్ఎస్ మాగంటి సునీతా గోపీనాథ్‌కు టిక్కెట్ ఇవ్వగా, కాంగ్రెస్ కనీస కనికరం లేకుండా అభ్యర్థిని బరిలో నిలిపింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బాధితులు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. కానీ బీజేపీ మాత్రం ఎక్కడా రంగంలో కనిపించడం లేదు. ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. ఎన్నికల ప్రచారం ఊసే లేదు. రాష్ట్ర అధ్యక్షుడు తనకేం పట్టనట్టు వ్యవహరిస్తుండగా.. సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న ఉపఎన్నికవైపే కన్నెత్తి చూడటం లేదు.మరో కేంద్రమంత్రి బండి సంజయ్‌ది సైతం ఇదే తీరు. బీజేపీ ఎంపీ లు, ఎమ్మెల్యేలు ప్రధాన నేతల బాటలోనే అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో బీజేపీ ముందే కాడి పారేసిందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను గెలిపించేందుకే పరోక్షంగా సహకరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్ తాజాగా చేసిన విమర్శలు దీనికి మరింత బలాన్ని చేకూర్చుతున్నాయి.'కిషన్ రెడ్డీ.. ఏ పార్టీని గెలిపిస్తున్నరు?'జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విషయంలో తడబడుతున్న బీజేపీపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మంగళవారం తీవ్ర విమర్శలు చేశారు.'కిషన్‌జీ..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోఎన్నిఓట్లతేడాతో ఓడిపోతున్నరు? అంటూ అక్కడి ఓటర్లు అడుగుతున్నారు.బీఆర్ఎస్‌ని గెలిపిస్తారాలేదాకాంగ్రెస్‌కుపట్టం కడుతారా? అంటూ సోషల్ మీ డియాలో ప్రశ్నిస్తున్నారు. ఈ ఓటమితో మీ గౌర వం ప్రమాదంలో పడింది. భారీఓట్లతోఓడితేజాతీయ నాయకులకు ముఖం ఎలా చూపిస్తా రు? కొద్దిగాఆలోచించండి.ప్రతి పార్లమెంట్‌నియోజకవర్గంలో,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో, ప్రతి డివిజన్‌లో మీకు మేలు చేసే అలవాటుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చాలామంది మీ మేలు కోసం ఎదురుచూస్తున్నారు. నన్ను బయటకు పంపినట్టుగానే.. మీరూ ఏదో ఒకరోజు వెళ్లడం పక్కా!' అంటూ రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, కిషన్‌రెడ్డి మధ్య ఉన్న స్నేహబంధం కారణంగానే జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం అభ్యర్థిని పెట్టలేదని వ్యాఖ్యానించారు. 'అభ్యర్థిని బరిలోకి దింపకపోవడంపై మీ మిత్రుడిని అడగండి' అంటూ కిషన్‌రెడ్డికి చురకలంటించారు.అసలేం పట్టనట్టు నేతల తీరుబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మొదలు ముఖ్య నేతలంతా అసలు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరగడం లేదన్నట్టుగానే వ్యవహరిస్తున్నారని పార్టీ శ్రేణులు వాపోతున్నారు. ఓవైపు ఉపఎన్నిక విషయంలో పార్టీలన్నీ నెత్తిమీద కుం పట్లు పెట్టుకున్నట్టు హడావుడి చేస్తుంటే, బీజేపీ అధ్యక్షుడు మాత్రం తన బంధువు కోరిక తీర్చేందుకు ఓ సినీనటుడిని వెతుక్కుంటూ వెళ్లి, దగ్గరుండి ఆయన షూటింగ్ చూపించారని చెప్తున్నా రు. కిషన్ రెడ్డి తన నియోజకవర్గంలోనే ఉన్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం ఇదే బాటలో నడుస్తున్నారని అంటున్నారు. కాంగ్రెస్‌ను గెలిపించేందుకే బీజేపీ ఇలా వ్యవహరిస్తున్నదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్‌తో అంతర్గతంగా జరిగిన ఒప్పందమే కారణమని అనుమానిస్తున్నారు. బీజేపీ, ఎంఐఎంను బరిలో లేకుండా చేస్తే వారి ఓట్లు తమకు లాభిస్తాయని కాంగ్రెస్ పెద్దలు భావించారని, ఈ మేరకు ఒప్పందాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ, ఏపీ సహా పలు రాష్ట్రాల్లో 18 వరకు భారీ వర్షాలు.. అంచనా వేసిన ఐఎండీ



తెలంగాణ సహా కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 18 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాగల మూడురోజులు ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ సహా కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 18 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాగల మూడురోజులు ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు మూడురోజుల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాల్లోని మిగతా ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు మరింత ఉపసంహరించుకునేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. రాబోయే రోజుల్లో ఢిల్లీలో ఆకాశం నిర్మలంగా ఉంటుందని.. గరిష్ట ఉష్ణోగ్రతలు 31 నుంచి 33 డిగ్రీలు, గనిష్ట ఉష్ణోగ్రతలు 18 నుంచి 20 డిగ్రీల మధ్య ఉండొచ్చుని చెప్పింది. రానున్న రోజుల్లో ఢిల్లీలో ఆకాశం స్పష్టంగా ఉంటుందని.. ఎండ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని చెప్పింది.ఇక దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుంటాయని పేర్కొంది. ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. పలుచోట్ల 19వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో వానలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది, కర్నాటక, కోస్టల్ ఏపీ, యానాంలో ఈ నెల 16 వరకు ఇదే పరిస్థితులు ఉండవచ్చని.. 17-18 తేదీల్లో లక్షద్వీప్‌లో ఉంటాయని చెప్పింది. రాబోయే నాలుగైదు రోజులు ఈ ప్రాంతంలో మెరుపులు, ఈదురుగాలులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉందని తెలిపింది. 17 వరకు కొంకణ్, గోవా, సెంట్రల్ మహారాష్ట్రలో వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో మెరుపులతో కూడిన ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని.. ఆ తర్వాత వర్షపాతం క్రమంగా తగ్గుతుందని భారత వాతావరణశాఖ వివరించింది.

# మా ఆధిపత్యాన్ని దెబ్బతీసేందుకు రెడ్డి లాబీయింగ్..!



'మా ఆధిపత్యాన్ని దెబ్బతీయాలని కొందరు రెడ్లు లాబీయింగ్ చేస్తున్నారు' అని దేవాదాయశాఖ మంత్రికొండాసురేఖకుండ బద్దలు కొట్టారు. తాము ఏదిచేసినా నేరుగా పార్టీ అధిష్ఠానానికి చెప్పే చేస్తామని తేల్చిచెప్పారు. నా శాఖలో ఏది జరిగినానాకూ..కార్యదర్శి నోటీసులో ఉండాలిసమీక్షకు వెళ్లాలా? వద్దా? అనేది నా హక్కు: మంత్రి కొండా సురేఖ'మాఆధిపత్యాన్నిదెబ్బతీ యాలనికొందరురెడ్లులాబీయింగ్ చేస్తున్నారు'అనిదేవాదాయశాఖమం త్రికొండాసురేఖకుండ బద్దలు కొట్టారు. తాము ఏదిచేసినా నేరుగా పార్టీ అధిష్ఠానానికిచెప్పేచేస్తామని తేల్చి చెప్పారు. తన శాఖలో ఏది జరిగినా తనకు, తన కార్యదర్శి నోటీసులో ఉండాలన్నదే తన ఉద్దేశమని పేర్కొన్నారు. సురేఖ మంగళవా రం వరంగల్‌లో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మేడారం పనుల విషయంలో మంత్రుల్లో అభిప్రాయభేదాలు పొడచూప డం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సురేఖ సహా మరో మంత్రి సీతక్క పీసీసీ చీఫ్‌కుఫిర్యాదుచేశారనేవార్తలువచ్చిననేపథ్యంలోఆమె వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.హనుమకొండలోని తన నివాసంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా, డీసీసీ భవన్‌లో సురేఖ మా ట్లాడారు. ఇటీవలి కొన్ని పరిణామాలను చూస్తుంటే తమను, తమ ఆధిపత్యాన్ని దెబ్బతీయాలని కొందరు రెడ్లు లాబీయింగ్ చేస్తున్నారని సురేఖ ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరినో ఏదో చేయడానికి తాము ఢిల్లీ, హైదరాబాద్‌లోలాబీయింగ్‌చేయాల్సినఅవసరంలేదనిఅన్నారు. మేడారం టెండర్ల విషయంలో తనకు భిన్నాభిప్రాయాలు లేవని తెలిపారు. పనుల కోసం మూడు ప్రధాన కంపెనీలు టెండర్లు వేశాయ ని, అందులో ఎవరి అర్హత వారికి ఉంటుందని చెప్పారు. తన శాఖలో చేసే పనులు పారదర్శకంగా ఉండాలన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు.పొంగులేటిమే డారం సమీక్షకు హాజరుకాకపోవడంపైనా ఆమె స్పందించారు. 'వేరే కార్యక్రమాలు ఉండగా, కొన్నింటిని రద్దు చేసుకునే హక్కు మాకున్నది. అందుకే హాజరు కాలేదు. దానిపై వాళ్లేమనుకున్నా నాకేం అభ్యంతరం లేదు' అని తెలిపారు.

# కొడుకు సాకడం లేదని.. సర్కారుకు 3 ఎకరాలు అప్పగింత



తాను కని పెంచిన కొడుకు తనను సాకడం లేదని ఓ తండ్రి ఆవేదనతో 3 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బాధితుడు, ఎల్కతుర్తి మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఎల్కతుర్తికి చెందిన గోలి శ్యాంసుందర్‌రెడ్డి-వసంత దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. వీరికి పెండ్లిళ్లు అయి స్థిరపడ్డారు. ఆర్డీవో నుంచి తహసీల్దార్‌కు చేరిన అప్పగింత పత్రంసర్వే చేసి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తాం: తహసీల్దార్ తాను కని పెంచిన కొడుకు తనను సాకడం లేదని ఓ తండ్రి ఆవేదనతో 3 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బాధితుడు, ఎల్కతుర్తి మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఎల్కతుర్తికి చెందిన గోలి శ్యాంసుందర్‌రెడ్డి-వసంత దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. వీరికి పెండ్లిళ్లు అయి స్థిరపడ్డారు. 2021 సంవత్సరంలో శ్యాంసుందర్‌రెడ్డి భార్య వసంత కరోనాతో మృతి చెందింది. అప్పటి నుంచి కొడుకు రంజిత్‌రెడ్డి వద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో శ్యాంసుందర్‌రెడ్డికి హనుమకొండలో ఉన్న ఇల్లుతోపాటు కొంతభూమిని తండ్రి నుంచి కొడుకు బదలాయించుకొని పట్టించుకోవడం మానేశాడు. దీంతో శ్యాంసుందర్‌రెడ్డి ఎల్కతుర్తిలో ఉన్న ఇంటిలోనే ఒంటరిగా జీవిస్తున్నాడు. అప్పటి నుంచి తన యోగక్షేమాలు కొడుకు పట్టించుకోవడం మానేశాడని శ్యాంసుందర్‌రెడ్డి వాపోయాడు.ఖఇటీవల సుప్రీంకోర్టు తల్లిదండ్రులను పట్టించుకోని, హింసించే వారసులకు ఆస్తులను అనుభవించే హక్కులేదనే తీర్పునకు ప్రభావితమై తన దగ్గర ఉన్న 6 ఎకరాల్లో 3 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించాలని శ్యాంసుందర్‌రెడ్డి నిర్ణయించుకున్నాడు. జిల్లా రెవెన్యూ అధికారులను కలిసి వారి సమక్షంలోనే 3 ఎకరాల భూమిని అప్పగిస్తూ సంతకం చేశాడు. తల్లిదండ్రులను పట్టించుకోని వారసులకు గుణపాఠం కలుగాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు శ్యాంసుందర్‌రెడ్డి తెలిపాడు. ఈ భూమిలో ప్రభుత్వం నిరుపేదల కోసం పాఠశాల లేదా కళాశాలను తన భార్య జ్ఞాపకార్థం నెలకొల్పాలని కోరాడు. ఈ విషయంపై తహసీల్దార్ ప్రసాద్‌రావును వివరణ కోరగా, ఆ స్థలంలో సర్వే నిర్వహించి సమగ్ర వివరాలను జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు

# రాజకీయ నేతల సమక్షంలో దర్యాప్తు చేస్తారా..? ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు తీరుపై సుప్రీం ఆగ్రహం



ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుల విచారణ సమయంలో రాజకీయ నాయకులు హాజరుకావడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కొందరు ఎంపీ, ఎమ్మెల్యేల, రాజకీయ నేతల సమక్షంలో పోలీస్‌స్టేషన్లో పోలీసులు దర్యాప్తు జరిపారంటూ న్యాయవాది చెప్పడంతో ధర్మాసనం విస్తుపోయింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుల విచారణ సమయంలో రాజకీయ నాయకులు హాజరుకావడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కొందరు ఎంపీ, ఎమ్మెల్యేల, రాజకీయ నేతల సమక్షంలో పోలీస్‌స్టేషన్లో పోలీసులు దర్యాప్తు జరిపారంటూ న్యాయవాది చెప్పడంతో ధర్మాసనం విస్తుపోయింది. 'పోలీసుల విచారణ అంటే తమాషానా?' అంటూ తీవ్రంగా మండిపడింది. రాజకీయ నేతల సమక్షంలో నిందితులను పోలీసులు ఎలా విచారిస్తారని ప్రశ్నించింది. పోలీసుల దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసింది. కేసు దర్యాప్తుపై రాజకీయ ప్రభావం లేకుండా ఉండాల్సిందేనని నొక్కి చెప్పింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాల్సిందేనని, దర్యాప్తులో రాజకీయ నేతలను అనుమతించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది.కొంతమంది రాజకీయ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యవహరించారని పిటిషనర్ రిటైర్డు ఐపీఎస్ అధికారి టీ ప్రభాకర్‌రావు తరఫు సీనియర్ న్యాయవాది డీఎస్ నాయుడు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావడంతో ధర్మాసనం పైవిధంగా స్పందించింది. విచారణ సమయంలో రాజకీయ నాయకుల హాజరు అనుచితమని వ్యాఖ్యానించింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడు, తెలంగాణ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టీ ప్రభాకర్‌రావును అరెస్టు చేయరాదని గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు మంగళవారం మరోసారి పొడిగించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలను వెలువరించింది. ప్రభాకర్‌రావుకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కలిపి విచారించింది.రాజకీయ నాయకుల సమక్షంలో విచారణతొలుత తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ఆదేశాలతో ఫోన్‌ట్యాపింగ్ జరిగిందని, కీలకమైన ఎలక్ట్రానిక్ ఆధారాలను ధ్వంసం చేశారని, దర్యాప్తునకు ఆయన సహకరించడం లేదని పోలీసులను ప్రశ్నించారు. కేసు దర్యాప్తు సమయంలో ఉండటానికి వీల్లేదని స్పష్టంచేశారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌ను ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో రీసెట్ చేసి, యాక్టివేట్ చేసుకోవచ్చునని తెలిపారు.'పోలీసుల చర్య వెనుక ఎవరున్నారు?''కేసు దర్యాప్తు అనేది న్యాయ ప్రక్రియ. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనది. దర్యాప్తు సమయంలో రాజకీయ నాయకులు హాజరుకావడం సమర్థనీయం కాదు. ఇదేమీ రాజకీయ కేసు విచారణ కాదు. నేతల సమక్షంలో దర్యాప్తు సాగించడం అంటే.. ఆ విచారణను నేతలు ప్రభావితం చేయడమే అవుతుంది. ఇది తమాషా కాదు. కారాదు! పోలీసులు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాల్సిందే. రాజకీయ ప్రభావానికి లోనుకాకూడదు. దర్యాప్తు సమయంలో రాజకీయ నాయకులు ఎందుకు పోలీస్‌స్టేషన్‌లో ఉన్నారు? ఎవరి ఆదేశంతో ఇది జరిగింది?' అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. పోలీసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా, పాదర్శకంగా, న్యాయబద్ధంగా చేయకపోతే ఆ ప్రక్రియను అపహాస్యమైందనే అపనమ్మకం ప్రజల్లో ఏర్పడే ప్రమాదముందని వ్యాఖ్యానించింది. దర్యాప్తు న్యాయబద్ధంగా జరగాలేకానీ, రాజకీయ రంగస్థలంగా మారకూడదని పేర్కొన్నది. కేసు తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది. అప్పటి వరకు గతంలోని మధ్యంతర ఉత్తర్వులను అమల్లో ఉంటాయని స్పష్టంచేసింది

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..




వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## మీ శరీరానికి కావాల్సిన పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..! తినడం అస్సలు మిస్సవ్వొద్దు..!



బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదంలో ఉండే విటమిన్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయామాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

### కపాలభాతి ప్రాణాయామం

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

### కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహుమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..



ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

### గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

### చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

### లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు వీరు సుఖంగా ఉండరు, ఎదుటివారు ఉంటే ఓర్వలేరు



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపెస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

### గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

### కోపం- అనుమానం

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడు.

# టెక్ మహీంద్రా ప్రాఫిట్ డౌన్




ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికిగాను సంస్థ రూ.1,194.5 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,250 కోట్ల లాభంతో పోలిస్తే 4.44 శాతం తగ్గింది. ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికిగాను సంస్థ రూ.1,194.5 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,250 కోట్ల లాభంతో పోలిస్తే 4.44 శాతం తగ్గింది.సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.13,313 కోట్ల నుంచి రూ.13,995 కోట్లకు పెరిగినట్టు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. గత త్రైమాసికంలో సంస్థ 816 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నది. సంస్థలో ఉద్యోగుల సంఖ్య 1,559 తగ్గి 1.52 లక్షలకు పరిమితమయ్యారు. మరోవైపు, రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.15 మధ్యంతర డివిడెండ్‌ను సంస్థ ప్రకటించింది.

# మారుతికి పండుగ కిక్కు



కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ ప్రస్తుత పండుగ సీజన్ కలిసొచ్చింది. గడిచిన నెల రోజుల్లో 4 లక్షల బుకింగ్‌లు రాగా, 2.5 లక్షల యూనిట్ల వాహనాలను విక్రయించింది. ఒక పండుగ సీజన్‌లో ఇంతటి స్థాయిలో అమ్మకాలు జరపడం ఇదే తొలిసారని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ ప్రస్తుత పండుగ సీజన్ కలిసొచ్చింది. గడిచిన నెల రోజుల్లో 4 లక్షల బుకింగ్‌లు రాగా, 2.5 లక్షల యూనిట్ల వాహనాలను విక్రయించింది. ఒక పండుగ సీజన్‌లో ఇంతటి స్థాయిలో అమ్మకాలు జరపడం ఇదే తొలిసారని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మారుతి తన కార్ల ధరలను రూ.1.30 లక్షల వరకు తగ్గించిన నేపథ్యంలో కొనుగోలుదారులు ఎగబడి కొనుగోళ్లు జరిపారు.ఈ సీజన్‌లో అత్యధికంగా 80 వేల యూనిట్ల ఆల్టో, సెలేరియో, వ్యాగన్‌ఆర్, ఎస్-ప్రెస్సో బుకింగ్‌లు వచ్చాయన్నారు. జీఎస్టీ తగ్గింపునకు మునుపు కంపెనీ మొత్తం వాహన విక్రయాల్లో చిన్న కార్ల వాటా 16.7 శాతంగా ఉండగా, ప్రస్తుతం ఇది 21.5 శాతానికి ఎగబాకింది. ఎస్-ప్రెస్సో మోడల్ రూ.1,29,600 తగ్గగా, ఆల్టో కే10 రూ.1,07,600, సెలేరియో రూ.94,100, వ్యాగన్-ఆర్ రూ.79, 600, ఇగ్నిస్ రూ.71,300 వరకు ధరలు తగ్గాయి.

# స్టార్ లింక్ శాటిలైట్లతో స్పేస్‌లో చెత్త పేరుకుపోతోందట

**శాస్త్రవేత్తల ఆందోళన**

**రోజుకు రెండు మూడు పడిపోతున్నాయని వెల్లడి**

**ప్రస్తుతం భూమి చుట్టూ తిరుగుతున్న 8 వేలకు పైగా స్టార్ లింక్ శాటిలైట్లు**

**త్వరలో వీటి సంఖ్య 30 వేలకు పెంచేందుకు స్టార్ లింక్ ఏర్పాట్లు**



ఇంటర్నెట్ సేవల్లో సంచలనం సృష్టించిన స్టార్ లింక్ పై శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంస్థ అంతరిక్షంలోకి పంపిస్తున్న ఉప గ్రహాలు భూమిపై పడిపోతున్నాయని చెబుతున్నారు. రోజుకు రెండు మూడు శాటిలైట్లు ఇలా నేల రాలుతున్నాయని, ఈ ఉపగ్రహాల వల్ల లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో చెత్త పేరుకుపోతోందని అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధకుడు జోనాథన్ మెక్ డోవెల్ వివరించారు. భవిష్యత్తులో లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో కొత్త ఉపగ్రహాలకు చోటే లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం భూమి చుట్టూ 8 వేలకు పైగా స్టార్ లింక్ సంస్థకు చెందిన శాటిలైట్లు తిరుగుతున్నాయని అంతరిక్ష నిపుణులు తెలిపారు. తన సేవలను విస్తరించే క్రమంలో స్టార్ లింక్ మరిన్ని ఉప గ్రహాలను అంతరిక్షంలోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. దీంతో భూమి చుట్టూ లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో తిరిగే స్టార్ లింక్ శాటిలైట్ల సంఖ్య 30 వేలకు చేరనుందని, వీటికి 20 వేల చైనా శాటిలైట్లు కూడా తోడవుతాయని చెప్పారు.స్టార్ లింక్ పంపించే ఉప గ్రహాల జీవిత కాలం సుమారు 5 నుంచి 7 సంవత్సరాలని గుర్తుచేశారు. కాలంచెల్లిన తర్వాత ఆ ఉపగ్రహాలు లోయర్ ఎర్త్ ఆర్బిట్ లోనే తిరుగుతుంటాయని, కొన్ని భూ వాతావరణంలోకి ప్రవేశించి కాలిపోతూ నేల రాలుతాయని చెప్పారు. ఈ ఉపగ్రహాల వల్ల లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో చెత్త పేరుకుపోతుందని, భవిష్యత్తులో కొత్త ఉపగ్రహాలకు చోటులేకుండా పోతుందని హెచ్చరించారు.

# రెండోరోజూ నష్టాల్లోనే.. భారీగా పడిపోయిన స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు



వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. మెటల్, వాహన, ఫార్మా రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో మంగళవారం కూడా సూచీలు పతనం చెందాయి. వీటికితోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచివచ్చినప్రతికూలసంకేతాలు ను నష్టాలను మరింత పెంచాయి. వదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూనష్టపోయాయి. మెటల్, వాహన, ఫార్మా రంగ షేర్లలో అమ్మకాలుపోటెత్తడంతోమంగళ వారంకూడాసూచీలుపతనం చెందాయి.వీటికితోడుఅంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలును నష్టాలను మరింత పెంచాయి.ఇంట్రాడేలో500 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు297 పాయింట్లు కోల్పోయి 82,029.98 వద్ద ముగిసింది. మరోసూచీనిఫ్టీ 81.85 పాయింట్లు నష్టపోయి 25,145.50 వద్ద స్థిరపడింది.గ్లోబల్ మార్కెట్లు నష్టపోవడం, వాణిజ్యానికి సంబంధించిన ఆందోళనలు నెలకొనడంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. వీటికితోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ పెట్టుబడులను వెనక్కితీసుకోవడం కూడా నష్టాలకు ఆజ్యంపోశాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో బజాజ్ ఫైనాన్స్ 1.8 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు టాటా మోటర్స్, టీసీఎస్, టాటా స్టీల్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎన్‌టీపీసీ, ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు పతనం చెందాయి. కానీ, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్, హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగిశాయి.దుమ్మురేపిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిస్టింగ్ రోజే దుమ్మురేపింది. స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయినప్పటికీ ఎల్‌జీ తన లిస్టింగ్ రోజు షేరు ధర 50 శాతం వరకు లాభపడింది. ఇష్యూ ధర రూ. 1,140తో పోలిస్తే 48 శాతం ఎగబాకింది. ఇంట్రాడేలో 50.43 శాతం ఎగబాకి రూ.1,715కి చేరుకున్న షేరు ధర చివరకు 48 శాతం అధికమై రూ.1,689.40 వద్ద స్థిరపడింది. అటు ఎన్ఎస్ఈలోనూ 48.23 శాతం బలపడి రూ.1,689.90 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.1,14,671.81 కోట్లుగా నమోదైంది.

# సిల్వర్ ఈటీఎఫ్‌లకు బ్రేక్.. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటాల నిర్ణయం

సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) పెట్టుబడులకు మెజారిటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్‌లు) తాత్కాలికంగా విరామం ఇచ్చాయి. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటా.. ఇలా ఒక్కొక్కటిగా సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్) కార్యకలాపాలకు ప్రస్తుతానికైతే బ్రేక్ వేస్తున్నాయి. వెండి ధరల విజృంభణ నేపథ్యంలో పెట్టుబడులకు మ్యూచువల్ ఫండ్స్ తాత్కాలిక విరామం సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) పెట్టుబడులకు మెజారిటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్‌లు) తాత్కాలికంగా విరామం ఇచ్చాయి. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటా.. ఇలా ఒక్కొక్కటిగా సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్) కార్యకలాపాలకు ప్రస్తుతానికైతే బ్రేక్ వేస్తున్నాయి. మార్కెట్‌లో వెండి ధరల విజృంభణ నేపథ్యంలో మదుపరుల ప్రయోజనార్థమే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు ఆయా మ్యూచువల్ ఫండ్స్ ప్రకటిస్తున్నాయి.ఇదీ సంగతి..దేశీయ స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఏ స్థాయిలో పరుగులు పెడుతున్నదో చూస్తూనే ఉన్నాం. రోజూ వేల రూపాయల్లో రేట్లు ఎగబాకుతున్నాయి. రూ.1.85 లక్షలను తాకింది. ఈ క్రమంలో టాటా సిల్వర్ ఈటీఎఫ్ ఎఫ్‌వోఎఫ్ మంగళవారం స్కీంలో లంప్సం కొనుగోళ్లకు దరఖాస్తు, సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (ఎస్ఐపీ), సిస్టమ్యాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్ల (ఎస్‌టీపీ)ల్లో ట్రేడింగ్, కొత్త రిజిస్ట్రేషన్లను ఆపేస్తున్నట్టు ప్రకటించింది. తమ ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని చెప్పింది. తదుపరి ప్రకటన వచ్చేదాకా ఇంతేనని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే ఎస్ఐపీ, ఎస్‌టీపీల్లో నమోదైన ఇన్వెస్టర్లు షెడ్యూల్ ప్రకారం ట్రేడింగ్ చేసుకోవచ్చన్నది. ఎప్పట్లాగే రిడెంప్షన్లు, సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్లు (ఎస్‌డబ్ల్యూపీలు) నడుస్తాయన్నది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్‌తోపాటు మరికొన్ని ప్రధాన మ్యూచువల్ ఫండ్స్‌దీ ఇదే మాట.సాధారణంగా బడా ఆర్థిక సంస్థలు, బ్రోకరేజీలు, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ కంపెనీలు తదితర మార్కెట్ మేకర్లు భౌతిక రూపంలో వెండిని కొని, ఈటీఎఫ్ యూనిట్ల కోసం అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)తో దాన్ని మార్పిడి చేస్తాయి. అవే ఎక్స్ఛేంజీలపై అమ్ముడుపోతాయి. ఈ విధానం స్పాట్ మార్కెట్ సిల్వర్ ధరలకు అనుగుణంగా ఈటీఎఫ్ ధరలను ఉండేలా చేస్తుంది. కానీ మార్కెట్‌లో భౌతికంగా వెండి సరఫరా, లభ్యత లేనప్పుడు ఈ ప్రక్రియ పనిచేయదు. ఫలితంగా ఈటీఎఫ్ యూనిట్లు గరిష్ఠ స్థాయిల్లో ట్రేడ్ అవుతాయి. ఈ పరిణామం కొత్త మదుపరులకు ముప్పును తెచ్చిపెడుతుంది. ఇలా జరగకుండా ఉండాలనే మ్యూచువల్ ఫండ్స్ కొత్త, భారీగా వచ్చే అదనపు పెట్టుబడులకు బ్రేక్ ఇచ్చాయి.ఎందుకీ చర్యలు?ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, దేశీయ విపణిలో భౌతికంగా వెండి కొరత, అంతర్జాతీయ మార్కెట్ ధరల కంటే భారతీయ మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండటంతో.. ప్రీమియం నేరుగా స్కీం నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ)ను ప్రభావితం చేసేలా ఉంటున్నదని టాటా మ్యూచువల్ ఫండ్ అంటున్నది. అందుకే ఈ ఒడిదొడుకులు తగ్గేదాకా ఇన్వెస్టర్ల ప్రయోజనార్థం సిల్వర్ ఈటీఎఫ్‌ల్లోకి ఇన్వెస్టర్ల ప్రవేశానికి తాత్కాలికంగా బ్రేక్ వేస్తున్నట్టు చెప్తున్నది. కాగా, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌తో పోల్చితే దేశీయ మార్కెట్‌లో వెండి ధరలు 5 నుంచి 12 శాతం (దిగుమతి సుంకాలు, జీఎస్టీ కలుపుకొని) అధికంగా ఉన్నాయి. పండుగ సీజన్, పారిశ్రామిక అవసరాలు, మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా వెండి లభ్యత లేకపోవడం ఇందుకు కారణాలుగా మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ పేర్కొంటున్నది. దేశ, విదేశీ మార్కెట్లలో ధరల వ్యత్యాసం వల్ల కొత్త ఇన్వెస్టర్లు అధికంగా చెల్లించాల్సి వస్తుందని, అలాంటప్పుడు మార్కెట్ స్థిరీకరిస్తే నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నది. నిజానికి చాలా సిల్వర్ ఈటీఎఫ్‌లు ప్రస్తుతం తమ నికర ఆస్తి విలువల సూచికను మించి 5-10 శాతం ప్రీమియంల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్లే ఇదంతా అని పరిశ్రమ విశ్లేషకులు చెప్తున్నారు.




# అగ్రరాజ్యం అమెరికాకు షాక్.. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో 12వ స్థానానికి..!




అగ్రరాజ్యం అమెరికాకు షాక్ తగిలింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితా నుంచి పడిపోయింది. 20 సంవత్సరాల తర్వాత తొలిసారిగా యూఎస్ పాస్‌పోర్ట్ టాప్-10 నుంచి దిగజారింది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ఆధారంగా విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లోఅమెరికా12వ స్థానానికిపడిపోయింది.అగ్రరాజ్యం అమెరికాకుషాక్‌తగిలింది.ప్రపంచంలో అత్యంతశక్తివంతమైనపాస్ పోర్ట్‌ల జాబితా నుంచి పడిపోయింది. 20సంవత్సరాల తర్వాత తొలిసారిగా యూఎస్ పాస్‌పోర్ట్ టాప్-10 నుంచి దిగజారింది.హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ఆధారంగావిడుదలైనతాజా ర్యాంకింగ్స్‌లో అమెరికా 12వ స్థానానికి పడిపోయింది.ప్రస్తుతం,మలేషియాతోకలిసియూఎస్12వ స్థానంలో నిలిచింది.అమెరికాపాస్‌పోర్ట్ హోల్డర్లు ఇప్పుడు కేవలం 180 దేశాలకు మాత్రమే వీసా లేకుండా ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. ఇక, ఈ జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. సింగపూర్ పాస్‌పోర్ట్‌తో 193 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చు. ఆ తర్వాత దక్షిణ కొరియా (190), జపాన్ (189) ఉన్నాయి. అమెరికా ర్యాంక్ పడిపోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. ఈ ఏడాది బ్రెజిల్ తన వీసా రహిత ప్రవేశం రద్దు చేసింది. అలాగే, చైనా కూడా వీసా అవసరం లేని దేశాల జాబితాలో యూఎస్‌ను చేర్చలేదు.మయన్మార్, పపువా న్యూగినియా వంటి దేశాలు సైతం ఆంక్షలు విధించాయి. తాజాగా వియత్నాం, సోమాలియా కూడా అమెరికా పౌరులకు వీసా నిబంధనలను కఠినం చేశాయి. ఈ విషయంలో యూకే కూడా ఏ మాత్రం భిన్నంగా లేదు. గతంలో టాప్‌లో ఉన్న బ్రిటన్, ఇప్పుడు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఇంకా, హెన్లీ ఓపెన్‌నెస్ ఇండెక్స్ ప్రకారం, ఇతర దేశాల పౌరులను ఆహ్వానించడంలో అమెరికా వెనుకబడి పోయింది. ఇప్పటి వరకు, అమెరికా పౌరులకు 180 దేశాలు వీసా లేకుండా ప్రయాణ సౌకర్యం ఉండగా.. అమెరికా మాత్రం కేవలం 46 దేశాల పౌరులను మాత్రమే వీసా లేకుండా అనుమతిస్తోంది. అందువల్ల ఈ జాబితాలో అమెరికా 77వ స్థానంలో నిలిచింది. చైనా ఈ విషయంలో ముందుకు దూసుకెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గత 10 సంవత్సరాల్లో చైనా తన పాస్‌పోర్ట్ ర్యాంకును 94 నుంచి 64కు మెరుగుపరచుకుంది. చైనా ఇప్పుడు 76 దేశాల పౌరులకు వీసా రహిత ప్రవేశం కల్పిస్తూ, ఓపెన్‌నెస్ ఇండెక్స్‌లో 65వ స్థానంలో నిలిచి.. అమెరికాను అధిగమించింది.

# స్వల్పంగా తగ్గిన టోకు ద్రవ్యోల్బణం.. గణాంకాలు విడుదల చేసిన పరిశ్రమల మంత్రిత్వశాఖ..!

సెప్టెంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచిక (%భ్రౌ×%) 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా.. గత ఏడాది ఇదే సమయంలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. సెప్టెంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచిక 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా.. గత ఏడాది ఇదే సమయంలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. టోకు ధరల సూచిక డేటా ప్రకారం.. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి.ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 2.33 శాతానికి తగ్గింది.రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సోమవారం విడుదల చేసిన అధికారిక డేటా ప్రకారం, సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది.ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025 లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం.. ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్ లో 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 5.5 శాతం వద్దే యథావిధిగా కొనసాగించింది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయిందని సోమవారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి.టైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో గణనీయంగా తగ్గి 1.54 శాతానికి చేరుకుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇదే కనిష్టం. అంతకుముందు నెలలో ఇది 2.07 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులతో పాటు ఇతర ఆహార పదార్థాల ధరలు అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో %-%2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.77వ స్థానంలో నిలిచింది. చైనా ఈ విషయంలో ముందుకు దూసుకెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గత 10 సంవత్సరాల్లో చైనా తన పాస్‌పోర్ట్ ర్యాంకును 94 నుంచి 64కు మెరుగుపరచుకుంది. చైనా ఇప్పుడు 76 దేశాల పౌరులకు వీసా రహిత ప్రవేశం కల్పిస్తూ, ఓపెన్‌నెస్ ఇండెక్స్‌లో 65వ స్థానంలో నిలిచి.. అమెరికాను అధిగమించింది.





# లిటిల్ హార్ట్స్ మౌళికి భారీ రెమ్యునరేషన్‌తో మైత్రీ సినిమా!

లిటిల్ హార్ట్స్ సినిమాతో నటుడు మౌళి భారీ క్రేజ్ తెచ్చుకున్నాడు. గతేడాదిలో 'హ్యాష్‌ట్యాగ్ 90%ం%' అనే వెబ్ సిరీస్‌తో యూత్‌కు బాగా దగ్గరైన మౌళి తన టైమింగ్ డైలాగ్స్‌తో గుర్తింపు సంపాదించాడు. హీరోగా తొలి సినిమా 'లిటిల్ హార్ట్స్'తో బాక్సాఫీస? వద్ద కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు పెద్ద నిర్మాతలు కూడా తనతో ఒక సినిమా చేద్దాం అనుకునే రేంజ్‌కు చేరుకున్నాడు. కొత్త దర్శకులు కూడా ఇప్పటికే స్టోరీ చెప్పేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఒక భారీ నిర్మాణ సంస్థ నుంచి మౌళికి బిగ్ ఆఫర్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన లిటిల్ హార్ట్స్ బాక్సాఫీస్ వద్ద రూ. 40 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఓటీటీలో కూడా ఈ చిత్రం దూసుకుపోతుంది. దీంతో అతని మార్కెట్ కూడా పెరిగింది. ఇప్పుడు మౌళికి ఏకంగా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి సినిమా ఆఫర్ ఇవ్వడమే కాకుండా అడ్వాన్స? కూడా ఇచ్చేశారని తెలుస్తోంది. ఏకంగా రూ. కోటి రెమ్యునరేషన్ కూడా వారు ఇస్తామని చెప్పినట్లు సమాచారం. కేవలం రెండో సినిమాకే ఈ రేంజ్ రెమ్యునరేషన్ ఇస్తామని చెప్పడం పెద్ద విషయమేనని చెప్పాలి. ఒక సినిమా హిట్ అయినప్పటికీ మరో ఛాన్స్ రావడం కష్టంగా ఉన్న ఈరోజుల్లో ఒక పెద్ద నిర్మాణ సంస్థ తన వద్దకే వచ్చి ఇలా ఆఫర్ ఇవ్వడం అంటే సాధారణ విషయం కాదు. దీనంతటికీ కారణం మౌళికి యూత్‌తో బాగా కనెక్ట్ ఉంది. సోషల్‌మీడియాలో భారీ ఇమేజ్ ఉంది. అందుకే తనకు మైత్రీ మూవీస్ సినిమా అవకాశం ఇచ్చినట్లు టాక్. ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలో రావచ్చు.



# డిఫరెంట్ లుక్‌లో శ్రీలీల.. పోస్ట్ వైరల్

యంగ్ సెన్సేషన్ శ్రీలీల.. ఈ ఏడాది 'రాబిన్‌హుడ్', 'జూనియర్' సినిమాలతో వచ్చింది. కానీ ఈ రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలయ్యాయి. ఈనెల 31న 'మాస్ జాతర' మూవీతో రానుంది. దీనిపై పెద్దగా అంచనాలైతే లేవు. ఇవి కాకుండా తెలుగు, తమిళ, హిందీలో తలో చిత్రం చేస్తోంది. ఇప్పుడు ఇన్ స్టాలో కొత్తగా ఓ ఫొటో పోస్ట్ చేసింది. ఇప్పుడిది ఏంటా అనే క్వశ్చన్ మార్క్‌గా మారింది. 'ఏజెంట్ మిర్చి'గా శ్రీలీల.. అక్టోబరు 19న ప్రకటన రానుందని చెబుతూ ఓ ఫొటోని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో గ్లామరస్‌గా రఫ్ అండ్ టఫ్ లుక్‌లో కనిపించింది. క్యాప్షన్ చూస్తుంటే ఇదేదో హిందీ ప్రాజెక్టులా అనిపిస్తుంది. అయితే అది సినిమానా లేదా వెబ్ సిరీస్ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇవేం కాకుండా యాడ్ లాంటిది అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.ఇకపోతే శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', శివకార్తికేయన్ 'పరాశక్తి', కార్తిక్ ఆర్యన్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ బ్యూటీ నిలబడాలంటే ఇవి కచ్చితంగా హిట్ కావాల్సిన పరిస్థితి. ఎందుకంటే హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన వరస చిత్రాల్లో నటించింది. కాకపోతే 'ధమాకా', 'భగవంత్ కేసరి'తో పాటు 'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ తప్పితే మిగతావి ఏవి ఉపయోగపడలేదు. ఇప్పుడు చేస్తున్న మూవీస్‌పై కాస్త బజ్ ఉంది. మరి శ్రీలీల లక్ ఏమవుతుందో చూడాలి?

## థామాలో రష్మిక-మలైకా స్పెషల్ డ్యాన్స్.. 'పాయిజన్ బేబీ' వీడియో చూశారా.!




బాలీవుడ్‌లో హారర్-కామెడీ స్త్రీ యూనివర్స్ నుంచి మరో బ్లాక్‌బస్టర్ సిద్ధమవుతోంది. మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'థామా'. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా నుంచి 'పాయిజన్ బేబీ' అంటూ సాగే స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ సాంగ్‌లో రష్మిక మందన్నా, మలైకా అరోరా తమ డ్యాన్స్‌తో అభిమానులకు పిచ్చెక్కిస్తున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్-కామెడీ, మడాక్ యూనివర్స్‌లోని ఐదో చిత్రం ('స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' తర్వాత థామా).

# నేను భయపడ్డా కానీ ఊహించినంత ఏం జరుగలేదు.. పెళ్లిపై కీర్తిసురేశ్



మహానటి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. సుదీర్ఘ కాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న కీర్తిసురేశ్, ఆంటోనీ థట్టిల్ ఫైనల్‌గా 2024లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. తన కాలేజీ రోజుల్లో లవ్ స్టోరీ గురించి చెబుతూ తాము పెళ్లి చేసుకోవడానికి 15 ఏళ్ల వెయిట్ చేశామంది. జగపతిబాబు టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది కీర్తిసురేశ్.కీర్తిసురేశ్, ఆంటోనీ రిలేషన్‌షిప్ 2010లో మొదలైందట. ఈ విషయంపై కీర్తిసురేశ్ మాట్లాడుతూ.. తాను సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చేకంటే ముందు 2010 ఇద్దరి రిలేషన్‌షిప్ మొదలుపెట్టినట్టు చెప్పారు. నేను కాలేజీ పూర్తి చేసి నా కెరీర్‌పై ఫోకస్ పెట్టాలనుకున్నా. ఐదారేళ్లు లాంగ్ డిస్టేన్స్ రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. అతను ఖతార్‌లో ఉంటే.. నేను చెన్నైలో ఉన్నా. అతడు ఇండియా వచ్చిన తర్వాత మేమిద్దరం సెటిల్ అవ్వడానికి టైం కావాల్సి వచ్చింది. తమ మధ్య మతపరమైన విబేధాల కారణంగా నా కుటుంబం మా ఇద్దరి పెళ్లిని ఒప్పుకోదేమోనని భయపడ్డా. ఇంట్లో మతం సమస్యగా మారొచ్చని అనుకున్నాం. నాలుగేళ్ల క్రితం నాన్నతో ఆంటోని గురించి మాట్లాడాను. ఆయన చాలా తేలికగా పని అయిపోయేలా చేశారు. నేను ఊహించనంతగా అసలేం జరుగలేదంది కీర్తిసురేశ్.



# సంక్రాంతికి రెడీ అవుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'

## 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్‌తో అంచనాలు పీక్స్‌లో!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 2026 సంక్రాంతి బరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇటీవల దసరా సందర్భంగా విడుదలైన 'మీసాల పిల్ల' ఫస్ట్ సింగిల్ ప్రోమో మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. చిరంజీవి గ్రేస్, ఎనర్జీతో చేసిన స్టెప్పులు, భీమ్స్ సిసిరీలియో ఇచ్చిన బీట్ ఫ్యాన్స్‌ను ఫుల్ ఉత్సాహంలోకి తెచ్చాయి. ఇప్పుడు ఆ పాట ఫుల్ లిరికల్ వీడియో కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఫుల్ సాంగ్ విడుదల చేశారు. ఈ సాంగ్ శ్రోతలని ఎంతగానో ఆకట్టుకుంది. లిరిక్స్ చాలా క్యాచీగా ఉన్నాయి. ఉదిత్ నారాయణ చాలా రోజుల తర్వాత చిరు సినిమా కోసం వాయిస్ అందించారు. దీంతో సాంగ్‌పై హైప్ మరింత పెరిగింది. 'మీసాల పిల్ల' పాటకు భీమ్స్ సిసిరీలియో ఎనర్జిటిక్ మ్యూజిక్ అందించిన విషయం తెలిసిందే. చిరంజీవి స్టెప్పులు, అనిల్ మాస్ ట్రీట్మెంట్ కలిస్తే ఈ పాట సంక్రాంతి సెన్సేషన్ అవుతుందనే అంచనాలు పెంచేసింది. మొత్తానికి, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్ విడుదల కావడంతో మెగా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. కాగా, . గతంలో ఉదిత్ నారాయణ చిరంజీవి కోసం 'కైకలూరి కన్నెపిల్లా', 'రామ్మా చిలకమ్మా', 'వానా వానా', 'రాధే గోవింద' వంటి సూపర్‌హిట్ సాంగ్ పాడారు. చాలా రోజుల తర్వాత ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు కోసం మీసాల పిల్ల పాట పాడి ఛార్ట్‌బస్టర్ చేశారు. ఈ పాట ఇంత సక్సెస్ కావడం పట్ల ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు

## 'కాంతార'కు అక్కడ మాత్రమే భారీ నష్టాలు



కన్నడ సినిమా కాంతార చాప్టర్ 1 ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరిపోయిన ఈ చిత్రం కలెక్షన్ల జోరు మాత్రం తగ్గడం లేదు. సోమవారం కూడా సుమారు రూ. 20 కోట్లకు పైగానే రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాలు చెబుతున్నాయి. 12 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.675 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలుపుతున్నాయి. దీంతో బాహుబలి-1 ఫైనల్ కలెక్షన్స్ మార్క్‌ను కాంతార దాటేసింది. అయితే, కాంతారా చాప్టర్ 1 అమెరికాలో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబట్టినప్పటికీ గణనీయమైన నష్టాలను చవిచూసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు, ఈ చిత్రం దాదాపు రూ. 4 మిలియన్ల డాలర్స్ (రూ. 36 కోట్లు) వసూలు చేసింది. అందుకు సంబంధించిన పోస్టర్‌ను కూడా తాజాగా మేకర్స్ షేర్ చేశారు. ఈ కలెక్షన్స్ నంబర్ పర్వాలేదనిపించినప్పటికీ బ్రేక్-ఈవెన్ మార్కుకు చాలా దూరంలో ఉంది. ఈ సినిమాను చాలా ఎక్కువ ధరకు అమెరికాలో కొనుగోలు చేశారని తెలుస్తోంది. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ చేయడానికి దాదాపు రూ. 8 మిలియన్ల డాలర్స్ అవసరం అవుతుంది. ఆ మార్క్‌ను కాంతార అందుకోవడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. దీంతో అమెరికాలో కాంతార నష్టాలు మిగల్చడం తప్పదని సమాచారం. అయితే, తెలుగు, కన్నడ, తమిళ్, హిందీ బెల్ట్‌లో మాత్రం భారీ లాభాల దిశగా కాంతార దూసుకుపోతుంది. దీపావళి సందర్భంగా ఈ వారంలో మరో నాలుగు ప్రధాన సినిమాలు విడుదల కానున్నడంతో కాంతారా చాప్టర్ 1 కలెక్షన్స్ ప్రపంచవ్యాప్తంగా మరింత తగ్గే ఛాన్స్ ఉంది. ఏదేమైనా మరో మూడు రోజులు మాత్రమే కాంతార సందడి కనిపించనుంది. ఈ ఏడాదిలో ఛావా సినిమా రూ. 800 కోట్ల కలెక్షన్స్‌తో టాప్ వన్‌లో ఉంది. ఇప్పుడు కాంతార కూడా ఆ మార్క్‌ను అందుకోవాలని చూస్తుంది. 2022లో విడుదలైన కాంతార చిత్రానికి ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 నిర్మించారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటించారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332